గమనించక పోలేదు

అప్పుడే తపాలా బంట్రోతు తెచ్చి ఇచ్చిన కవర్ని చించి ముద్దై వున్న వుత్తరాన్ని లోనుంచి తీసి చదవ సాగింది నీలిమా.

"నీలిమా! వందనాలు"

నీ ఆతిథ్యం అభినందనీయం, హర్షదాయకం! తన భర్త ఎదుట ఆడదాన్తో స్వేచ్ఛగా తిరగటానికి ఏ స్త్రీ అంగీకరించదు. నా కోసం–నీ భర్తకు స్వేచ్ఛ నిచ్చావు అందుకే నిన్ను అభినందిస్తున్నాను.

ఒకే వయస్సులోగల స్త్రీ పురుషులు ఎంత పవిత్రంగా మెలగాలి అని ఆశించినా–పరిస్థితులు ఎదురు తిరిగి వాతావరణం వారిని బానిసపట్టు చేస్తాయి! ఎంత నిగ్రహ శక్తితో మేము తిరిగినా–మా వయసు, మమ్మల్ని తనకు బానిస చేసింది.

తప్పులు ఏ విధంగా చేసినా అది తప్పు–తప్పే! ఇంటి దీపం అని ముద్దు పెట్టుకుంటె ముఖం కాలక తప్పదు.

ఇప్పుడు నీ భర్త బిందు–నా గర్భంలో ఎదుగుతుంది. నిజం చెప్పాలంటె నాకు నువ్వు మేలు చేశావనే అంటున్నాను. నా దంటూ ఒక నిధిని ఇప్పించావు.

క్షమించమని అడిగే అర్హత నాకు లేదు నన్ను అపార్థం చేసుకున్నా అర్థం చేసుకొన్నా ఒకటె! ఆత్మవంచనకు దిగజార లేదనే, వుద్దేశ పూర్వకంగా విషయం రాశాను.

ఇక వుంటా! "నీ శ్రీదేవి"

చదవడం ముగించి కవర్లో వుత్తరాన్ని పెడుతున్న తరుణంలో శివప్రసాధ్ వచ్చాడు. "శ్రీదేవి వుత్తరంతో అన్నీ విశదమయింది" అనేలా భర్తను చూచి వంటగదికి నడిచింది నీలిమా.

బట్టలు మార్చి బాత్‌రూమ్‌కేసి నడుస్తున్న శివప్రసాధ్‌ని శ్రీదేవి వుత్తరం టేబిల్‌పై అదోలా చూస్తూ నిలిచిపోయింది.



# గీత...

* రచన: శ్రీ సుసర్ల సర్వేశ్వర శాస్త్రి *

ఏం గీతా అలావున్నావు?...లాలనగా అడిగాడు జయానంద్ భార్యని.

ఏం లేదండి! తెగ బోర్ కొడుతోంది. ఎక్కడికైనా వెళ్లొద్దా మండి. అంది ముద్దుగా.

ప్రతీ నెలా అలవాటేగా? దేవిగారు ఎక్కడికి కావాలంటే అక్కడికి వెళ్ళొచ్చు అన్నాడు ఆమెను కౌగిట్లోకి తీసుకుంటూ.

ఎప్పుడూ ఒంటరిగా వెళ్ళాలంటే బోర్ కొడుతోంది. ఈ మాటు జంటగా వెళదాం అంది. అతని ఎదపై తలవాల్చి.

పిచ్చి గీతా! నీ కోర్కె నాకు తెలియక కాదు. ఇక్కడ బిసినెస్ వ్యవహారాల్లో తీరికే ఉండటం లేదు. అంతేగాక అకస్మాత్తుగా కేంపులు వెళ్ళవలసి వస్తోంది. మనం ఈ సమయంలో ఎంత కష్టపడి పనిచేస్తే అంత త్వరగా మేనేజర్ ప్రమోషన్ వస్తుంది. అంతవరకూ దేవిగారికి ఈ శ్రమ తప్పదు అన్నాడు ఆమె బుగ్గపై తమకంగా స్పృశిస్తూ.

మీరు ఎప్పుడూ ఇంతే! ఏవో మాయ మాటలు చెప్పి, చిలిపి చేష్టలతో మత్తెక్కించి తప్పించుకుంటూ ఉంటారు. ఈ సారికి వదిలేసినా వచ్చేమారు వదలను అంది. అతని క్రాఫింగ్ సరిచేస్తూ.

తప్పక రావడానికే ప్రయత్నిస్తాను. ఈ మాటు ఏ ఊరు వెళుతున్నావు? అన్నాడు పౌడరు రాసుకుంటూ.

హైద్రాబాద్‌లో వున్న రాణి దగ్గరకు.

అయితే బీరువాలో డబ్బుంది తీసుకో ట్రయినుకు నేను రాలేను. మళ్ళీ శ్రీమతిగారి దర్శనం ఎప్పుడో?

మూడు రోజుల తర్వాత అంది నవ్వుతూ.

ఓ. కె. వస్తాను అంటూ వెళ్ళిపోయాడు.

* * *

కేంపులవల్ల, బిజినెస్ పనుల వత్తిడివల్ల తనని సుఖపెట్టలేక పోతున్నందుకు బాధ పడిపోతుంది. కొద్ది రోజుల్లోనే ఏదో అసంతృప్తి తనలో చోటు చేసుకుంది. అందుకే హైద్రాబాద్‌లో తన ... కలుసుకోడానికి ప్రతీనెలా వెళుతుంటుంది. అసలు పరిస్థితులు అనుకూలించి వుంటే తాను నరేష్‌ని భార్యే అయివుండేది. కాని అంతస్థులు, కులాలు, పెద్దల పట్టింపుల వల్ల కుదర్లేదు. గత్యంతరం లేక జయానంద్‌ను చేసుకోక తప్పలేదు.

పెళ్ళయిన తరువాత తన కోర్కె తెలిపినపుడు నరేష్ మొదట తటపటాయించినా తన వత్తిడికి అంగీకరించక తప్పలేదు. అందుకే హైద్రాబాద్‌లో వున్న నరేష్‌ను ప్రతీనెలా కలుసుకునే ఏర్పాటు చేసుకుంది

"శ్రీ బాలసుబ్రహ్మణ్యం"

IS. 325

పంపులు-మోటార్లు

BMF

శ్రేష్ఠమైన లోహాలతో పనితనంలో అనుభవంగల నిపుణలచే తయారుచేస్తున్నాము.

విశేషాంశాలు



- స్వల్ప విద్యుచ్ఛక్తితో అధికంగా మంచినీళ్ళు.
- ఎక్కువ కాలం మన్నికకు నమ్మకమైనది.
- నిశ్శబ్దంగా పరుగు.
- శ్రేష్ఠమైన తయారింపు.
- ఖర్చు తక్కువ.

: తయారించువారు :

బాలసుబ్రహ్మణ్య ఫౌండరి

పటేల్ రోడ్ (ఫోన్ నెం. 24313) కోయంబత్తూరు-641 009.

ఆంధ్రప్రదేశ్ ఏజెంట్లు :—

అసోసియేట్ ట్రేడర్స్ (డక్కన్) నెం. 857-2 రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్ (ఎ.పి.)

గబగబా ఎయిర్ బాగ్‌లో బట్టలు సర్దుకుని రైల్వే స్టేషన్‌కు బయలు దేరింది.

* * *

గోదావరి ఎక్స్‌ప్రెస్ బయలు దేరడానికి సిద్ధంగా వున్నట్లు ప్రయాణికులను హెచ్చరిస్తూ కూత పెట్టింది.

గీతా, ఎన్నాళ్ళనుంచో నీకు ఓ మంచి బహుమతి ఇవ్వాలనుకుంటున్నాను. కాని మంచి వస్తువు దొరకడం లేదు. కాని ఈ మారు మంచి బహుమతి ఇస్తున్నాను. ఈ పెట్లో వుంది. అంటూ ట్రయిన్ కదులుతుంటే కిటికీలోంచి అందించాడు నరేష్.

ఇప్పుడెందుకు నరేష్ ఈ మాటు వచ్చినపుడు ఇద్దువుగానిలే?

ఫర్వాలేదు ఉంచు అంటూ ప్లాటుఫారంపై ట్రయినుతో పాటు సమానంగా పరుగెడుతూ దాన్ని అందించాడు.

దాన్ని అందుకుని వేనిటీ బాగ్‌లో వేసుకుంది. ట్రయిను ఔటర్ సిగ్నల్ దాటగానే టాయిలెట్ రూములోకి నడిచింది గీత.

నరేష్ ఇచ్చిన పెట్టె తెరిచింది. ఆమె కళ్ళు చెదిరిపోయాయి. అదొక రవ్వల ఉంగరం. దాని విలువ తనలాంటి వాళ్ళు కట్టడం కష్టం,

అయితే ఆమెలో ఆనందం వెంటనే తగ్గిపోయింది. ఆ ఉంగరం జయానంద్ కంటపడితే! అంత ఖరీదైన ఉంగరం ఎక్కడిదని ప్రశ్నిస్తే?

పోనీ దొరికిందని చెబితే! ఛ! ఛ! చంటిపిల్లలా అదేం సమాధానం? బుద్ధున్న వాడెవడు నమ్మడు. మరేం చేయాలి? పోనీ అమ్మేస్తే? ఎంతో ప్రేమతో నరేష్ ఇచ్చిన కానుక అమ్మెయ్యడమా? అసంభవం? మరి ఎలా?

అంతలోనే ఆమెకు మెరుపులాంటి ఆలోచన కలిగింది. తన తెలివి తేటలకు తానే మురిసిపోయింది. అవును! అదే మంచి మార్గం. దాని వల్ల ప్రమాదం లేకపోగా నిక్షేపంగా ఉంగరాన్ని తనవద్దే ఉంచుకోవచ్చు.

ఆనందంతో మనసు ఉరకలు వేస్తుంటే అప్రయత్నంగా కళ్ళు మూసుకుంది గీత.

* * *

సేఠ్ లాల్ చంద్ బంగారం దుకాణంకి కొద్ది దూరంలో రిక్షా దిగి డబ్బులిచ్చి వాణ్ణి పంపేసి దుకాణంలోకి వెళ్ళింది.

రండి యమ్మగారూ! రండి! రండి! తమకు ఏమీ కావాలా? మాది షాపులో క్రొత్త క్రొత్త డిజైన్లువచ్చి ఉండాయి, అని వినయం ఒలకబోస్తున్నాడు సేఠ్.

నేను కొనడానికి రాలేదు. ఓ వస్తువు తాకట్టు పెట్టి డబ్బు తీసుకుందామని వచ్చాను. అంది మెల్లిగా.

సేఠ్‌కి ఇలాంటివి అలవాటే. ఎంతో డబ్బున్న వాళ్ళే అవసరం కొద్ది రహస్యంగా వచ్చి విలువైన వస్తువులు తాకట్టు పెట్టి డబ్బు తీసుకుంటూ వుంటారు. గీతను ఓ గదిలోకి తీసుకువెళ్ళాడు. అక్కడ ఆమె తన దగ్గరున్న ఉంగరం తీసి అతనికిచ్చింది.

దాన్ని చూడగానే అతని కళ్ళు జిగేల్ మనడం గమనించింది గీత.

అయితే అతడు వ్యాపారి గనుక దాన్ని కప్పి పుచ్చుకుంటూ దీని ఖరీదు పదిహేను వేలు వుంటాది అమ్మగారు, తమకి ఎంత కావాలో? మా వడ్డీ వివరాలు తమకు తెలియంది కాదు. అన్నాడు నంగిగా నవ్వుతూ.

అంతకంటె ఎక్కువ ఖరీదే ఉంటుందని తెలిసినా ఏమీ అనలేదు గీత.

ప్రస్తుతానికి నాకు వెయ్యి రూ॥లు చాలు వస్తువు ఒకటి, రెండు రోజుల్లో తీసుకు పోతాను.

మీ్మాది ఇష్టం. ఎంతపైకము కావాలంటే అంతే ఇస్తాము అంటూ ఓ రశీదు పుస్తకం తీసి మీ్మాద పేరూ చిరునామా చెప్తే అంటూ నసిగాడు.

అవేమి రాయనవసరం లేదు. నెంబరు, తేదీ వెయ్యండి చాలు అంది ధైర్యంగా.

మీ్మాది పనిలో చాలా రిస్కువుంది అమ్మగారు మీ్మాది రశీదు పోయిందంటే, అది ఎవరికైనా దొరికిందియంటె వాళ్ళకే ఈ ఉంగరం దక్కిపోతాది అన్నాడు ఆందోళనగా.

ఫర్వాలేదు రశీదు పోకుండా జాగ్రత్తగా వుంచుతాను. అయినా అర్జెంటుగా డబ్బు అవుసరం ఉంది. వీలైతే రేపే విడిపించేస్తాను.

ఒక్కరోజు అయినా వడ్డీమాత్రం నెలరోజులకే వసూలు చేస్తాం.

అలాగే తొందరగా డబ్బిచ్చి పంపండి... అంది అసహనంగా.

రామ్! రామ్! కోపం వద్దు. మాది కష్టమర్లకు రూల్సు జ్ఞాపకం చేయడం మాది ఆనవాయితీ అంటూ నెలరోజుల వడ్డీ మినహాయించుకుని డబ్బు ఇచ్చేశాడు.

డబ్బు తీసుకుని వెళ్ళిపోయింది గీత.

* * *

ఏమండీ మీకో విషయం చెప్పనా అంది భర్తకు తమలపాకులు అందిస్తూ గీత.

ఒకటి కాకపోతే వెయ్యి చెప్పవోయ్. ఎలా వుంది నీ కేంప్ అన్నాడు తాంబూలం వేసుకుంటూ జయానంద్.

ఓ రశీదు తీసి అతనికి చూపిస్తూ స్టేషన్‌లో దిగి సిటీ బస్సులో వస్తుంటే బస్సు దిగగానే ఇది దొరికింది. దీని గురించి ఎవరైనా వస్తారేమోనని కొంతసేపు చూసాను కాని ఎవరూ రాకపోవడంతో నాతో తెచ్చేసాను. ఇదేదో తాకట్టు రశీదులా వుందే అంది.

అతడు దాన్ని పరిశీలనగా చూసాడు.

నిజమే ఇది ఎవరో సేఠ్ లాల్‌చంద్ దగ్గర ఓ వస్తువు తాకట్టుపెట్టి వెయ్యిరూపాయిలు తీసుకున్నందుకు ఇచ్చిన రశీదు. అయితే దీనిపై పేరు చిరునామా లేదు. అందువల్ల రశీదు ఎవరు తీసుకువెళితే వారికే ఇచ్చేస్తారు ఆ వస్తువు.

అంటే మనం వెయ్యిరూపాయలు చెల్లిస్తే మనకే ఇచ్చేస్తారా? అమాయకంగా, ఆశ్చర్యంగా అడిగింది.

ఓ యస్! నిక్షేపంలా తీసుకుందామా?

JALTEX
జాల్‌టెక్స్
వారి
అపూర్వ
తయారింపులు!!
-: స్పెషల్ క్వాలిటీలు :-
* డీలక్స్.
* జాల్‌టెక్స్ 100%.
* మున్న.
మరియు ఫాన్సీ రకాలు.
: తయారించువారు :
**Jaltex Knitters**
**TIRUPUR - 638 604.**

అన్నాడు నవ్వుతూ. అతని బుర్రలో ఎన్నో ఆలోచనలు తిరుగుతున్నాయి.

ఇంతా చేసి దాని విలువ వెయ్యి రూ॥ లేకపోతే? అనుమానంగా అడిగింది.

ఆ సేఠ్ జీ అంత తెలివి తక్కువ వాడేమికాదు. రెట్టింపు విలువ ఉంటేగాని అంత మొత్తం అప్పుగా ఇవ్వడు. రేపు డబ్బు తీసుకెళ్ళి విడిపిద్దాం. అంటూ ఆలోచనల్తో మంచం మీద వాలాడు.

• • •

ఏమండీ మర్చిపోకుండా ఆ వస్తువు విడిపిస్తారా? లేక నన్నే విడిపించమంటారా?... అంది గీత. భర్తకు కోటు అందిస్తూ

నేనే విడిపిస్తాను నువ్వు ఆడదానివి అందులోనూ అమాయకురాలవు కనుక మోసం చేసే ప్రమాదం వుంది. నకిలీ వస్తువు ఇచ్చినా నీకు తెలియక పోవచ్చు.

మనసులో ఇష్టం లేకపోయినా ఒప్పుకోక తప్పలేదు గీతకు.

ఆఫీసుకు వెళుతున్నప్పుడే విడిపించేయండి అంది గోముగా.

అలాగే డియర్...అంటూ ఆమె బుగ్గపై చిటిక వేసి ఆఫీసుకు వెళ్ళిపోయాడు జయానంద్,

అతను వెళ్ళిన దగ్గర్నుంచీ ఆమె ఆలోచనలన్నీ ఉంగరం చుట్టే పరిభ్రమిస్తున్నాయి. ఇంతవరకూ ఎంతో తెలివిగా నాటకం ఆడింది. అతను ఆ ఉంగరం విడిపించి తెస్తే నరేష్ కోరిక ప్రకారం అతని గుర్తుగా ప్రతీరోజూ ధరించే వీలుండడమేగాక జయానంద్ కు దానిగురించి




Santhi Diamonds

Prop: B. K. N. Kannan & B. K. N. Rajaram

37, Big Sowrastra Street,

TIRUCHIRAPALLI - 620 008.

★

మేము అత్యుత్తమమైన ఒరలీన్ స్టార్ డబుల్ కటింగ్,
సాంతిస్టార్ కమలములు మీ నగలకు అతి ప్రకాశాన్నిచ్చేరీతిగా
తయారిస్తున్నాము.

రసాయనిక వజ్రాలను తయారించుటలో

మాదొక ప్రత్యేకత.

సంజాయిషీ చెప్పుకోవలసిన అవసరం తప్పు తుంది.

ఆలోచనలతో ఆమెకు అనుకోకుండా నిద్ర పట్టేసింది. తెలివొచ్చేసరికి రెండు గంటలయింది. అంతలో ఆమెకు ఉంగరం సంగతి జ్ఞాపకం వచ్చింది. ఆత్రుతగా జయానంద్‌కు ఫోన్ చేసింది.

గీతా డార్లింగ్ నువ్వు చాలా అదృష్టవంతు రాలివి. ఆ వస్తువు ఏమిటో తెలుసా? ఖరీ దైనా ఉంగరం, మిగునా నీజన్మలో చూసి వుండవు.

అన్నట్లు ఈ రోజు నా పర్సనల్ శక్రటరి రోజా పుట్టిన రోజు. పార్టీకి మన ఇద్దర్నూ రమ్మని మరీ మరీ చెప్పింది. ఆ పార్టీకి ఈ ఉంగరం ధరించివస్తే అతిథుల కళ్ళన్నీ నీ మీాదే ఉం టాయి. నేను ఇంటికి రావడానికి కుదరదు. అందువల్ల ఆరుగంటలవగానే నువ్వే ఆఫీసు దగ్గ రకు వచ్చేయ్ కలసి వెళిపోదాం...అంటూ ఫోన్ పెట్టేసాడు.

గీత హృదయం ఆనందంతో పరవళ్ళు తొక్కుతోంది. తన పథకం ఇంతవరకూ తిరుగు లేకుండా నెరవేరింది. పార్టీలో అంత విలువైన ఉంగరం ధరించి తిరుగుతూవుంటే అందరికళ్ళూ తనమీాదే ఉంటాయి. ఎప్పుడు ఆరుగంటలు అవుతుందా అని ఎదురు చూడ్డం మొద లెట్టింది.

♦ ♦ ♦

కారులో ప్రయాణిస్తున్న గీత ఆ ఆలస్యాన్ని భరించలేక పోతోంది. భర్త వేగంగా ఇస్తే బాగుండును. కాని తాను మాత్రం తొందర పడి అడిగేయ కూడదు. అందుకే నిగ్రహించు కుని కూర్చుంది.

కారు రోజా ఇంటి ముందు ఆగింది. కారు దిగగానే ఏదో జ్ఞాపకం వచ్చిన వాడులా జేబు లోంచి ఓ పెట్టె తీశాడు జయానంద్.

ఆ పెట్టె చూడగానే గీత కళ్ళు మెరిసాయి. అదే ఆపెట్టె అందులోనే వుంది తన ముద్దుల వుంగరం.

సారీ డియర్ ఆలోచనల్లో పడిపోయి దీన్ని నీ కివ్వడం ఆలస్యం చేసాను. నువ్వైనా అడగ వలసింది అంటూ ఆ పెట్టె అందించాడు.

ఆత్రుతగా అందుకుని మూత తెరిచింది.

అంతే! ఆమె మొహం కళావిహీన మయింది. అందులో నరేష్ ఇచ్చిన ఉంగరం కాక మరొ కటి వుంది దీని విలువ రెండు వేలుకూడా చెయ్యదు. రాస్కెల్! ఆ సేఠ్ గాడే ఏదో తిర

---

## అకాల మరణం

ప్రసాద్ ప్రోసెస్ మేనేజింగ్ డైరెక్టరూ, శ్రీ బి. నాగిరెడ్డిగారి పుత్రులలో ఒకరైన శ్రీ బి. ఎల్. ఎన్. ప్రసాద్‌గారు గత నెల 31వ తేదీన కోడైకానాల్‌లో విశ్రాంతి తీసుకుంటుండగా హఠాత్తుగా అకాల మరణానికి గురియైనారని తెలుపుటకు మేమెంతో విచారిస్తున్నాము.

"పుత్రశోకం నిరంతరం" గా మారిన ఈ అఘోర సమయంలో దీన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు శ్రీ బి. నాగిరెడ్డిగారికి ఇవ్వాలని కోరుతూ, అకాలమరణానికి గురియైన శ్రీ బి. ఎల్. ఎన్. ప్రసాద్‌గారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తున్నాం.

—సంపాదకుడు.

కాసు చేసుంటాడు. వాడి మోహం చూస్తుంటే దొంగలక్షణాలే కనిపించాయి. వెళ్ళి వెధవని అడిగేయాలి.

డియర్ ఏమిటాలోచిస్తున్నావు? ఇప్పటికే బాగా ఆలస్యం అయిపోయింది. అతిథులు, రోజా మనగురించి ఎదురు చూస్తుంటారు... అన్నాడు పరాగ్గావున్న గీతతో.

ఈ లోకంలోకి వచ్చింది గీత. మౌనంగా దాన్ని ధరించి అతని వెనుకే నడిచింది.

నమస్తే! రండి రండి ఈ రోజు నిజంగా శుభ దినమే. ఎన్ని సార్లు పిల్చినా వచ్చారు కాదు. ఈ రోజైనా వచ్చారు... అంటూ చేతులు జోడించి నవ్వుతూ ఆహ్వానిస్తున్న రోజాను చూస్తూ అలాగే ఉండిపోయింది గీత.

నరేష్ తనకిచ్చిన ఉంగరం ఆమె చేతికి వింత శోభను చేకూరుస్తోంది.

అప్పుడు అర్థమయ్యింది గీతకు. మోసం సేటలో లేదని, భర్త తాను ఊరికి వెళుతున్నా ఎందుకు ఊరుకుంటున్నాడో అని.

★

పిరికివారు ఎప్పుడూ నీతిమంతుడు కాలేడు.

—మహాత్మాగాంధి.

చిన్న శత్రువు, పెద్ద శత్రువు అని లేదు. శత్రువు శత్రువే.

—ప్లాంకిన్.

సమాజంలో మంచిని ప్రోత్సహించినంత మాత్రం చాలదు. చెడుని నిరోధించాలి. అదే సత్యాగ్రహం.

—మహాత్మాగాంధి.

మూర్ఖుడు చివర చేసేపనిని, బుద్ధిమంతుడు మొదటే చేస్తాడు.

—స్వామి సామిత.

ఎల్టెక్స్
మోటారులు - పంపులు



ELTEX

★
వ్యవసాయిక, యంత్రపరిశ్రమల అవసరాలకు ఆదర్శప్రాయంగా ఉపకరిస్తాయి.
★
ఎలెక్ట్రిక్ మోటార్లను, పంపులను విరివిగా వాడి, సరకు ఉత్పత్తిని అభివృద్ధి పరచుకోండి.

: తయారించువారు :

ఎల్‌టెక్స్ ఇంజినీరింగ్ కార్పొరేషన్ (ప్రై), లిమిటెడ్.
కోయంబత్తూరు - 641 006.

—KATHA